epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక



అంజన్నకు
## మహాభిషేకం
కొప్పూరులో భారీ ఏర్పాట్లు
2

సంపుటి : 01 | సంచిక : 37 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 03 జనవరి 2026 | పేజీలు : 4



కాంగ్రెస్‌తోనే
## అభివృద్ధి
- కొమ్మూరి సమక్షంలో పలువురి చేరిక

2లో.






ఇందిరా మహిళా శక్తితో
# ఆర్థిక ప్రగతి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- వనిత టీ స్టాళ్లను ప్రారంభించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :**

మహిళలకు అనువైన ఆర్థిక ఎదుగుదలకి ఇందిరా మహిళా శక్తి పథకం ఎంతగానో దోహద పడుతుందని మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాళ్లను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### యువతకు ఉచిత స్కిల్ ట్రైనింగ్

జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో.. LSC (Logistics Skill Council) Redington Foundation (COLTE) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.



# అంజన్నకు మహా ధధిస్నానాభిషేకం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామ పరిధిలోని హనుమత్పురి (గద్దలబండ) వద్ద వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో జనవరి 6, 2026 మంగళవారం రోజున ఉదయం 9 గంటల నుంచి మహా ధధిస్నానాభిషేక కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవాలయ నిర్వాహకులు తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో, పుష్య బహుళ సంకటహర చతుర్థి శుభతిథిని పురస్కరించుకొని ఈ విశేష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారికి సుమారు 1100 కిలోల పేరుగుతో మంత్రసూక్తోచ్చారణల మధ్య విశేష ధధిస్నానాభిషేకం జరగనుంది. ఈ అభిషేక కార్యక్రమాన్ని తోగుట్ట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి కర కమలములచేత, వారి ఆశీస్సులతో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ దివ్య కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల నుంచి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు వెల్లడించారు. అభిషేక దర్శనంలో పాల్గొనదలచిన భక్తులు రూ.330 చొప్పున టికెట్ తీసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.





అభిషేకానంతరం స్వామివారి ప్రవచనాలు, మంత్రపుష్పం, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులచే భజన కార్యక్రమాలు కూడా నిర్వహించబడనున్నాయని, కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అభిషేక కార్యక్రమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు అయిన ధోతి, కండువా ధరించి దేవాలయానికి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అపూర్వమైన మహా ధధిస్నానాభిషేక కార్యక్రమంలో పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందవలసిందిగా దేవాలయ కమిటీ సభ్యులు భక్తులను కోరారు.

# మండలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, షాపింగ్ మాళ్లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలన్నారు. ముఖ్యంగా బిర్యానీతో పాటు ఇతర మాంసాహార పదార్థాల తయారీలో అనుమతించని రంగులు ఉపయోగించరాదని హెచ్చరించారు. అలాగే కిరాణా దుకాణాల్లో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) ఆహార పదార్థాలను విక్రయించకూడదని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో భాగంగా పలు హోటళ్ల నుంచి వివిధ రకాల ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



# తప్పుల తడకగా హుస్నాబాద్ మునిసిపల్ ఓటరు లిస్టు

**హుస్నాబాద్, మన చౌరాస్తా:** సవరించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కమీషనర్ గారికి వినతి పత్రం అందజేసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ నాయకులు. రానున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున గారు నిన్న ఓటరు లిస్టు కార్యాలయంలో ప్రదర్శించగా, ఈ రోజు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి పట్టణంలోని 20 వార్డులకు సంబంధించిన ఓటరు లిస్టును క్షుణ్ణంగా పరిశీలించగా, దాంట్లో చనిపోయినా వారి ఓట్లు, వివాహం అయి, వెళ్లిపోయిన వారి ఓట్లు, డబుల్ బెడ్ రూంలో నివసిస్తున్న వారి ఓట్లు, యాదవిధిగా పాత వార్డులోనే ఉన్నాయి. కొత్త కాలనీలో నివసిస్తున్న వారి ఓట్లు ఎక్కడ చేర్చారో, తెలియదు. 20 వార్డులలో ఒక్క వార్డులో ఎక్కువగా 1094, ఇంకో వార్డులో తక్కువగా 800 ఓట్లు ఉన్నాయి. ఈ రకంగా ఓటరు లిస్టు మొత్తం తప్పుల తడకగా ఉందని




సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున గారికి వినతిపత్రం అందజేశారు. వెంటనే తప్పుల తడకగా ఉన్న ఓటరు లిస్టును సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్,పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, కాదాసు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం గౌరాయపల్లికి చెందిన బీఆర్ఎస్ ఏడు వార్డుల సభ్యులు బొచ్చు రజిత కిషన్ యాదవ్, బొచ్చు సంతోష సంపత్ యాదవ్, దొంతర బోయిన బాబు, మాచర్ల యాదగిరి, తాడూరి బాబు, దొంతరబోయిన సౌందర్య బాబు, చంచల రాజవ్వ కనకయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం గ్రామ అభివృద్ధి కోసం పార్టీలో చేరినట్లు చెప్పారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవడానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ బొచ్చు ఎల్లయ్య, యూత్ అధ్యక్షుడు మాట్ల మురళి, గ్రామ కాంగ్రెస్ నాయకులు బొచ్చు కనకయ్య, రేష్మ, వాలాద్రి అంజిరెడ్డి, యూత్ నాయకులు రాకేష్ గౌడ్, సాయికృష్ణ, శ్రీకాంత్, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో కొమ్మూరి జన్మదిన వేడుకలు

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురవెల్లి కమాన్ దగ్గర నుంచి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేశారు. అనంతరం వేద పాఠశాల పిల్లలకు, సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాదేవుని శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ , పీఏసీఎస్ మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ , దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి , కొమురవెల్లి మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారుల భాగస్వామ్యంతో

# మండలాన్ని అభివృద్ధి చేస్తాం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** అధికారుల భాగస్వామ్యంతో భీమదేవరపల్లి మండలాన్ని సమగ్ర అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచులు స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన సర్పంచులు తహసిల్దార్ బి. రాజేష్, ఎస్సై ఎన్. రాజు, ఎంపీడీవో ఎన్. వీరేశంను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులను నూతన సర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన చర్చల్లో గ్రామాభివృద్ధికి అధికారుల సహకారం కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో ముందుకెళ్లాలని సర్పంచులు పేర్కొన్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు -అధికారుల సమిష్టి కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య, సర్పంచులు కేతిరి లక్ష్మారెడ్డి, మాచర్ల కుమారస్వామి, గజ్జల సృజన రమేష్, Cards శ్రీనివాస్, బొంకూరి మానస ప్రశాంత్, గుగులోతు పూర్ణిమ రాజు, నేతుల మోహన కృష్ణ,ఊరడి భారతి, కొర్ర గోపాల్, సిద్ధమల్ల రజిత రమేష్, బొల్లి మహేష్, భూక్య సునీత,గోపగాని తిరుపతి, గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, గుగులోతు పూర్ణిమ రాజు పాల్గొన్నారు.



# ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డా .లక్ష్మీనారాయణ, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ బ్లాక్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, గాదెపాక రాంచందర్, బనుక సిద్దిరాజ్ యాదవ్, భాస్కర్, దుర్గేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, నరేందర్, తాండ్ర ప్రవీణ్, చిన్న, రఘు, ప్రకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేటలో..**

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల ఇంచార్జి హరిబాబు గౌడ్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్, నీదిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణ రెడ్డి, వెంకటరెడ్డి రెడ్డి, విద్యనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, పిన్నింటి కావ్య శ్రీ, రవీందర్ రెడ్డి, సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి, డైరక్టర్లు, సర్పంచులు ఇజ్జగిరి రాములు, నల్ల సిద్దినర్సమ్మ మల్లయ్య, బల్ల రవి, వార్డ్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు మహాత్మ చారీ, నాయకులు మైపాల్ రెడ్డి, అల్వాల రమేష్, గుర్రం బాలరాజు, దిద్దిగా రమేష్, జిల్లా సందీప్, అరగొండ విజయ్, యూత్ అధ్యక్షులు హరీష్, రమేష్ రెడ్డి, హరికృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సీఎంను కలిసిన ధన్వంతి

**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మర్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.**

*- జనగామ, మన చౌరాస్తా*

# రోడ్డును పూర్తి చేయండి



**దూల్మిట్ట, మన చౌరాస్తా :** అసంపూర్తి ఉన్న రామవరం, శివాలి తండా, కొండాపూర్ వెళ్లే ప్రధానమైన రహదారి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయండి అని హుస్నాబాద్ లో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ని కలిసి వినతిపత్రం అందజేసిన శివాలి తండా వాసి లకవత్ వెంకటేష్ నాయక్. ఈ సందర్భంగా కలెక్టర్ తో రామవరం, శివాలి తండా , కొండాపూర్ ప్రధానమైన వెళ్లే రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సవినయంగా కోరడం జరిగినది. అసంపూర్తిగా కంకర పోసి వదులు వేయడం వల్ల రాత్రి సమయంలో వెళ్లేటప్పుడు పదుల సంఖ్యలో పైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయని వారి దృష్టికి తీసుకెళ్లారు . తక్షణమే ఇప్పుడున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని ఆ రోడ్ కాంట్రాక్ట్ రద్దుచేసి వేరే కాంట్రాక్టర్ తో తక్షణమే రోడ్డు పనులు అప్పజెప్పి పనులను ప్రారంభించాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే సంబంధిత అధికారులతోటి మాట్లాడడం జరిగింది. రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## మద్దూరు సర్పంచ్‌కు సన్మానం

**మద్దూరు, మన చౌరాస్తా :** మద్దూరు గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన దామెర మల్లేశంను ఫీల్డ్ అసిస్టెంట్స్ సన్మానించారు. కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్స్ మాట్లాడుతూ మాతో కలిసి పనిచేసిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ దామెర మల్లేశం మాకు ఏదైనా సమస్యలు ఉంటే ఏం ఎల్ ఏ గారి ద్వారా సహాయం చేయగలరని కోరినారు. కార్యక్రమంలో బాబు, సురేష్, పర్శరాములు, ఐలయ్య, సదానందం, రాజు, రామచంద్రం, ఉమేష్, శ్రీనివాస్, భిక్షపతి, భాస్కర్, పాల్గొన్నారు.






# సమస్యలు పరిష్కరించాలని వినతి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో పేరుకపోయిన సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సిపిఎం జనగామ పట్టణ కమిటీ బృందం జనగామ జిల్లా కార్యాలయంలో జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతి పత్రం అందించారు. అనంతరం సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లు, జనగామలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని, రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా చేయాలని, బాణాపురం ఇందిరమ్మ కాలనీ, వీవర్స్ కాలనీ, గిర్నిగడ్డ, అంబేద్కర్ నగర్ శివార్ ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. జనగామ పట్టణంలో చితకోడూర్ నుండి వాటర్ ఫిల్టర్ బెడ్డును శుభ్రం చేసి మంచినీరు అందించాలని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం నెహ్రూ పార్క్ దగ్గర సిగ్నల్ పాయింట్, గెస్ట్ హౌస్ దగ్గర సిగ్నల్ పాయింట్, కలెక్టర్ ఆఫీస్ దగ్గర సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు . ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్రూంలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు ధరావత్ మహేందర్ పాల్గొన్నారు.



# లింగాపూర్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

**ధూల్మిట్ట మన చౌరాస్తా :** లింగాపూర్ గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, లింగాపూర్ సర్పంచ్ మారెడ్డి నారాయణ రెడ్డితో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ సాగర్ మాట్లాడుతూ ప్రతి నూతన సంవత్సరం ప్రతి ఇంటికి క్యాలెండర్ ని ముద్రించి పంచడం జరుగుతుందని తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలుగా ఉండాలని మరియు గ్రామానికి తన వంతు సహాయంగా అభివృద్ధిలో భాగంగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ ముక్క కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాంరెడ్డి, లింగాపూర్ ఉప సర్పంచ్, కొత్తగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**